పేరు:

**పాట:1** అందాల తార అరుదెంచె నాకై - అంబర వీధిలో
అవతారమూర్తి యేసయ్య కీర్తి - అవని చాటుచున్
ఆనందసంద్ర ముప్పొంగెనాలో - అమరకాంతిలో
ఆది దేవుని జూడ - అశింపమనసు – పయనమైతిమి ..అందాల తార..
1. విశ్వాసయాత్ర - దూరమెంతైన - విందుగా దోచెను
వింతైన శాంతి - వర్షించెనాలో - విజయపథమున
విశ్వాలనేలెడి - దేవకుమారుని - వీక్షించు దీక్షలో
విరజిమ్మె బలము - ప్రవహించె ప్రేమ - విశ్రాంతి నొసగుచున్..
అందాల తార..
2. యెరూషలేము - రాజనగరిలో - ఏసును వెదకుచు
ఎరిగిన దారి - తొలగిన వేల - ఎదలో క్రంగితి
ఏసయ్యతార - ఎప్పటివోలె - ఎదురాయె త్రోవలో
ఎంతో యబ్బురపడుచు - విస్మయ మొందుచు ఏగితి స్వామి కడకు ..
అందాల తార..
3. ప్రభుజన్మస్థలము - పాకయేగాని పరలోక సౌధమే
బాలునిజూడ - జీవితమెంత - పావనమాయెను
ప్రభుపాదపూజ - దీవెనకాగా - ప్రసరించె పుణ్యము
బ్రతుకె మందిరమాయె - అర్పణలే సిరులాయె ఫలియించె ప్రార్థన..
అందాల తార..

**పాట: 2** అంబరానికి అంటేలా సంబరాలతో చాటాల
యేసయ్య పుట్టాడని రక్షించవచ్చాడని
1. ప్రవచనాలు నెరవేరాయి శ్రమదినాలు ఇకపోయాయి (2),
విడుదల ప్రకటించే శిక్షను తప్పించే (2),
2. దివిజనాలు సమకురాయి ఘనస్వరాలు వినిపించాయి (2),
పరముకు నడిపించే మార్గము చూపించే (2),
3. సుమవనాలు పులకించాయి పరిమళాలు వెదజల్లాయి (2),
ఇలలో నశియించే జనులను ప్రేమించే (2),

**పాట:3** అంబరవీధిలో తారక - వెలసెను తూర్పున వింతగా
యూదుల రాజుని పుట్టుక - లోకానికి ప్రకటించగా
1. జ్ఞానులు తారను గమనించి - బెత్లెహేమునకు పయనించి
శిశువును గని సంతోషించి - మ్రొక్కిరి కానుకలర్పించి
2. అంధకారమును తొలగించి - హృదయపు దీపము వెలిగించి
వాక్యమే ఇల నిజతారకలా –

**పాట: 4** ఆకాశంలో కొత్త చుక్క పుట్టింది
వింత వింత కాంతులు పంచిపెట్టింది
1. ప్రజలందరికీ మంచి వార్త తెచ్చింది
లోకరక్షకుని జన్మ చాటి చెప్పింది
2. జ్ఞానులకు సరియైన దారి చూపింది
బాలుడైన యేసురాజు చెంత చేర్చింది

**పాట: 5** ఆహా ఆనందమే మహా సంతోషమే
యేసు పుట్టె ఇలలో (2)
ఆనందమే మహా సంతోషమే
యేసు పుట్టె ఇలలో (2) ||ఆహా||
1.యెషయా ప్రవచనము నేడు రుజువాయే
జన్మించె కుమారుండు కన్య గర్భమందున (2) ||ఆనందమే||
2.మీకా ప్రవచనము నేడు రుజువాయే
ఇశ్రాయేల్ నేలెడివాడు జన్మించె బెత్లెహేమున (2) ||ఆనందమే||
3.తండ్రి వాగ్దానం నేడు నెరవేరే
దేవుని బహుమానం శ్రీ యేసుని జన్మము (2) ||ఆనందమే||

**పాట: 6** ఇంటింట సందడి ప్రతి ఇంట సందడి – చేయాలి సందడి
ఊరంతా సందడి
మనసంతా సందడి మనకెంతో సందడి – జరగాలి సందడి మన
క్రీస్మస్ సందడి
ఆనందమే ఎంతో ఆనందమే యేసు నా కొరకే పుట్టిన రోజా
సంతోషమ్ ఎంతో సంతోషమ్ యేసు నా కొరకే వచ్చే ఈ రోజా
"2" "ఇంటి"
1.లోక పాపము భరియించను దైవ పుత్రుడు దిగివచ్చెను
నీతి సూర్యుడు ఉదయించేను లోకమంతా వెలుగోచ్చెను "2"
"ఆనందమే"
2.దేవదూతలే దిగివచ్చెను దేవదేవుని స్తుతియించును
గొల్లలంతా వచ్చను యేసురాజును పూజించేను "2" "ఆనందమే"

**పాట: 7** ఇది శుభోదయం – క్రీస్తు జన్మదినం
ఇది లోక కళ్యాణం - మేరి పుణ్యదినం – (2)
1.రాజులనేలే రారాజు వెలసె పశువుల పాకలో
పాపుల పాలిట రక్షకుడు నవ్వెను తల్లి కౌగిలిలో
భయము లేదు మనకిలలో
జయము జయము జయమహో ||ఇది||
2.గొల్లలు జ్ఞానులు ఆనాడు ప్రణమిల్లిరి భయ భక్తితో
పిల్లలు పెద్దలు ఈనాడు పూజించిరి ప్రేమ గీతితో
జయనాదమే ఈ భువిలో
ప్రతిధ్వనించెను ఆ దివిలో ||ఇది||

**పాట: 8** ఉదయించెను నాకోసం-సదయుడైన నిజదైవం /2/
పులకించెను నాహృదయం-తలపోయగ యేసుని జన్మం
అ.ప: సంతోషం పొంగింది-సంతోషం పొంగింది-సంతోషం పొంగి
పొర్లింది /ఉదయించెను/
1. కలుషమెల్లను బాపను-సిలువప్రేమను చూపను /2/
దేవుడే దీనుడై భువికి దిగివచ్చెను-ప్రేమతో మనిషికై రక్షణను తెచ్చెను
/సంతోషం/
2. భీతిని తొలగించను-నీతిని స్థాపించను /2/
దేవుడే దీనుడై భువికి దిగివచ్చెను-ప్రేమతో మనిషికై రక్షణను తెచ్చెను
/సంతోషం/

పేరు:

3. దోష శిక్షను మోయను-త్రోవ సిద్ధము చేయను /2/

దేవుడే దీనుడై భువికి దిగివచ్చెను-ప్రేమతో మనిషికై రక్షణను తెచ్చెను

/సంతోషం/

**పాట: 9** ఏ పాట పాడేను యేసయ్యా నిపుట్టినరోజు తలచుకొని

ఏ మాట పలికేను మెస్సయ్యా నీపుట్టుక కష్టం తెలుసుకొని గుండెల

ధుఖం నిండిపోగ గుండె గొంతుక పెనుగులాఢగ (ఏపాట)

1. కన్యమరియా గర్బవతియై ధీనురాలై ధన్యురాలై (2)

సంకెల్ల కన్నీల్ల కత్తెరలో లోకరక్షకుని కన్నతల్లియై

పాడేనటఈ జోలపాట క్రిస్మస్ లోఆసిలువపాట (2) (ఏపాట)

2. పసువులపాకె పాపిస్టిలోకమై గొంగలి దుప్పటి పాపపుముసుగై (2)

పసువులతొట్టె మోసమైనామనసై ఫొత్తిబట్టలె మరణపాసములై

పాడేనటఈ జోలపాట క్రిస్మస్ లో కల్వరి పాట (2) ) (ఏపాట)

**పాట:10** రండి రండి రండయో రక్షకుడు పుట్టెను (2)

రక్షకుని చూడను రక్షణాలు పొందను (2) ||రండి||

1.యూదుల యూదట రాజుల రాజట (2)

రక్షణాలు ఇవ్వను వచ్చియున్నాడట (2) ||రండి||

2.బెత్లెహేము ఊరిలో బీద కన్య మరియకు (2)

పశువుల శాలలో శిశువుగా పుట్టెను (2) ||రండి||

3.సాతాను సంతలో సంతోషమేదిరా (2)

సంతోషం కలదురా శ్రీ యేసుని రాకలో (2) ||రండి||

**పాట: 11** వింతైన తారక వెలిసింది గగనాన

యేసయ్య జన్మస్థలము చూపించు కార్యాన (2)

జ్ఞానులకే తప్పలేదు ఆ తార అనుసరణ

దైవమే పంపెనని గ్రహియించు హృదయాన (2)

మనమంతా జగమంతా

తారవలె క్రీస్తును చాటుదాం

హ్యాప్పీ క్రిస్మస్ మెర్రి క్రిస్మస్

వి విష్ యు హ్యాప్పీ క్రిస్మస్

1.ఆకాశమంతా ఆ దూతలంతా - గొంతెత్తి స్తుతి పాడగా

సర్వోన్నతమైన స్థలములలోన - దేవునికే నిత్య మహిమ (2)

భయముతో భ్రమలతో ఉన్న గొర్రెల కాపరులన్

ముదముతో కలిసిరి జనన వార్త చాటిరి ||మనమంతా||

2.ఆ తూర్పు జ్ఞానులు ఆ గొర్రెల కాపరులు - యేసయ్యను దర్శించిరి

ఎంతో విలువైన కానుకలను అర్పించి - రారాజును పూజించిరి (2)

హేరోదుకు పుర జనులకు శుభవార్త చాటిరి

అవనిలో వీరును దూతలై నిలిచిరి ||మనమంతా||"

**పాట:12** వెలిగింది గగనం ఒక వింత తారతో

మురిసింది భువనం ప్రభు యేసు రాకతో /2/

పులకించె ప్రకృతి-పలికించె ప్రస్తుతి /2/వెలిగింది/

హ్యాపి హ్యాపి క్రిస్మస్-మేర్రీ మేర్రీ క్రిస్మస్ /2/

1. రాజుల రాజు ప్రభువుల ప్రభువు భూవికేతెంచెనని

భూజనులకు బహుమానముగా-ఇలలో జనియించెనని /2/

పరమ్మోన్నతుని ప్రసన్నత-ఈ జగతిలో నిండెనని /2/

వరసుతుడేసుని నవ్వుతో పశువుల పాకయే పండెనని /2/వెలిగింది/

2. దీనులకాచే దైవకుమారుడు పరమును వీడెనని

ముష్యకుమారుడై కన్య మరియ ఒడిలో పరుండెనని /2/

పాపుల బ్రోచే రక్షకుడు యేసయ్యగ వచ్చెనని /2/

కాపుదలిచ్చే ఇమ్మానుయేలు వెలుగును తెచ్చెనని /2/వెలిగింది/

**పాట:13** తూర్పు దిక్కు చుక్క బుట్టె

మేరమ్మా — ఓ మరియమ్మా (2)

చుక్కను జూచి మేము వచ్చినాము

మొక్కి పోవుటకు (2) ||తూర్పు దిక్కు||

1.బెత్లెహేము పురము లోని బాలుడమ్మా - గొప్ప బాలుడమ్మా (2)

మన పాపముల బాప పుట్టెనమ్మా - మహిమవంతుడమ్మా (2)

2.పశువుల పాకలోని బాలుడమ్మా - పాపరహితుడమ్మా (2)

పాపంబు బాపను పుట్టెనమ్మా - సత్యవంతుడమ్మా (2) ||తూర్పు||

3.బంగారం సాంబ్రాణి బోళం తెచ్చినాము - బాల యేసు నొద్దకు (2)

బంగారు పాదముల మ్రొక్కెదము - బహుగ పాడెదము (2) ||తూర్పు||

*నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. - లూకా 2:11*

# అగాపె ఫుల్ గాస్పల్ మినిస్ట్రీస్

# సీయోను ప్రార్ధన మందిరం, గుర్రప్పాలెం

# క్రిస్మస్ పాటలు - 2022

**::::::::::ముఖ్యా ఉద్దేశం::::::::**

ప్రతి హృదయము మంచి —నేల- వలె ఉండి దేవుని వాక్యమనే విత్తనములచేత విత్తబడి ము–ప్పదంతలుగా అరువదంతులుగా నూరంతులుగా ఫలించును గా-క...ఆమేన్

ప్రతి జీవితం బండ మీద కట్టబడిన ఇల్లుగా క్రీస్తు అనే బండ మీద కట్ట బడునుగాక.. ఆమేన్

**రెవ. పాస్టర్. సజ్జా డేవిడ్ రాజు గారు**

**(ఆగాపే ఫుల్ గాస్పెల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు)**

**పాస్టర్. సజ్జా జాన్ ప్రసన్న కుమార్ గారు**

సీయోను ప్రార్ధన మందిర దైవజనులు

**ఆరాధన సమయములు ::**

**బూరుగుపూడి ఉ : గం .10.00ల నుండి 12.30 వరకు**

**గుర్రప్పాలెం మ : 12.30ల నుండి 3.30 వరకు**

**కాండ్రేగుల : సా: గం 6.00 నుండి 9.30 వరకు**

**:::::::::: సండే స్కూల్ ::::::::**

**ఉ : 8.30 ల నుండి 10.00 వరకు**

**(అన్నీ సంఘములలో)**

**సెల్: 9492344945, 8919028354**

పేరు: